క్లుప్తంగా

సమగ్ర దర్యాప్తు జరిపించాలి



నిజామాబాద్ రూరల్: తిరుపతి లడ్డు విషయంలో హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని, ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని విశ్వహిందు పరిషత్ జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తిరుపతి శ్రీవారి లడ్డును జంతువుల కొవ్వుతో తయారుచేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు గాజుల దయానంద్, రెబ్బ ఆనంద్, ధాత్రిక రమేష్, శ్రీనివాస్, రాంప్రసాద్, పోతూరి రమేష్, సురేష్, నికేష్ ఉన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



నిజామాబాద్ సిటీ: నగరంలో ఈనెల 28, 29 తేదీల్లో నిర్వహించనున్న ఏఐటీయూసీ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య తెలిపారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్‌యార్డు మర్చంట్స్ అసోసియేషన్‌లో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అసంఘటితరంగ కార్మికుల సమస్యలు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల సమస్యలు తదితర అంశాలపైన చర్చ నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. చక్రపాణి, హనుమాండ్లు తదితరులు పాల్గొన్నారు.

చదువే ఆయుధం



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థినులకు చదువే ఆయుధమని, దాంతో దేనినైనా జయించవచ్చని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవికుమార్ అన్నారు. నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. కళాశాలలో ఉర్దూ మీడియం, తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం, ఒకేషనల్ గ్రూపులలో సుమారు 1200 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారనిఅన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన చదువుతో పాటు నృత్యాలు, పాటలు, క్రీడలు అదే స్థాయిలో అవసరమని అన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

జిల్లాలో విద్యాభివృద్ధి కోసం కృషి చేయండి



నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని టీజీవీపీ నాయకులు శనివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను కోరారు. నగరంలో వారు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందించారు. జిల్లాలో వెటర్నరీ కాలేజీ, వ్యవసాయ కాలేజీ, ఫార్మసీ కాలేజీ వంటి ముఖ్యమైన విద్యాసంస్థలను నెలకొల్పడం అత్యవసరంగా ఉందని వారు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్, అఖిల్, మనోజ్, సుజిత్, సాయి, మహేష్ పాల్గొన్నారు.

వీసీలను నియమించాలి



తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలకు వెంటనే రెగ్యులర్ వైస్-ఛాన్స్‌లర్లను నియమించాలని తెయూ ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్షుడు శివ డిమాండ్ చేశారు. తెయూ న్యూ బాయ్స్ హాస్టల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా.. ఇప్పటికీ వీసీలను నియమించకపోవడం శోచనీయమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వీసీలను నియమించాలని, వర్సిటీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. నాయకులు దినేష్, రాజు, అశోక్, తరుణ్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న డబ్బులు అందజేత

నిజామాబాద్ రూరల్: నగరంలోని ఇందూరు క్యాన్సర్ హాస్పిటల్ పేషెంట్ లక్ష్మి శనివారం తన డబ్బులను, ఇతర పత్రాలను మార్గమధ్యంలో పోగొట్టుకున్నారు. సీఐటీయూ అనుబంధ సంఘం ఆటో యూనియన్ అధ్యక్షుడు కటారి రాములుకు దొరకడంతో ఆస్పత్రికి వెళ్లి లక్ష్మికి అందించారు.

విలీన గ్రామాల్లో సమస్యల తిష్ట

- నగర కార్పొరేషన్‌లో కలిసినా కనీస సౌకర్యాలు కరువు
- పట్టించుకోని అధికారులు



పాంగ్రా గ్రామంలో వర్షానికి కోతకు గురైన రోడ్డు



డ్రెయినేజీ చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు

నిజామాబాద్ రూరల్: నగర మున్సిపల్‌లో విలీనమైన గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్పొరేషన్‌లో విలీనమైతే తమ గ్రామాలు అభివృద్ధి చెందుతాయకున్న ప్రజలకు నిరాశే ఎదురైంది. రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి వసతులు లేక నానా అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. సమస్యలను అధికారులకు విన్నవించినా నిర్లక్ష్యం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

రూరల్ మండలంలోని గూపన్‌పల్లి, ఖానాపూర్, కాలూర్, గంగాస్థాన్ ఫేస్-1, 2, మారుతీ నగర్, ముబారక్‌నగర్, శ్రీనివాస్ నగర్ ప్రాంతాలు గతంలోనే నగర మున్సిపల్‌లో విలీనమైయ్యాయి. అయినా ఇప్పటికీ ప్రజలకు కావసిన మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఖానాపూర్ గ్రామ పరిధిలోని విఠలేశ్వరనగర్‌లో డ్రెయినేజీలు లేకపోవడంతో వర్షాపునీరు, మురుగు నీరు ఇళ్లల్లోకి వస్తోందని ప్రజలు పేర్కొంటున్నారు. అలాగే ఆయా ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా మారడంతో వ్యాధులబారిన పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ మట్టిరోడ్లు ఉండటంతో వర్షాలు కురిసినపుడు చిత్తడిగా మారుతున్నాయి. ఖానాపూర్, కాలూర్ ప్రాంతాల్లో ఉన్న రోడ్లు కంకరతేలి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు.



విఠలేశ్వర్‌నగర్‌లో రోడ్డుపై నిలిచిన వర్షపునీరు



బర్ధిపూర్ శివారులో రోడ్డు పక్కన ప్రవహిస్తున్న మురికినీరు

గంగాస్థాన్ ఫేస్-1, ఫేస్-2ల్లో పరిసరాలు అధ్వానంగా మాడరంతోపాటు దోమలు విజృంభించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్‌లో విలీనమైన గ్రామాలను అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి విలీన గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యలను పరిష్కరించాలి..

రూరల్ మండలంలోని విలీన గ్రామా లు, డివిజన్లలో నెలకొన్న ప్రజల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలి. ప్రస్తుత వర్షకాలంలో విలీన గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా మారడంతో తీవ్ర ఇబ్బందు లు పడుతున్నాం. అలాగే పారిశుధ్యం అధ్వానంగా మారడంతో అవస్థలు పడుతున్నాం. అధికారులు ఇప్పటికైనా స్పందించాలి.

–బిల్ల లింబాద్రి, నగరవాసి

సమతుల పోషకాహారం తీసుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి: గర్భిణులు, బాలింతలు, పిల్లలు సమతుల పోషకాహారం తీసుకోవాలని, అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని శ్రీలత గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన ఐడీసీఎస్ డిచ్‌పల్లి ప్రాజెక్టు స్థాయి పోషణ మాసం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్ల సేవలు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమంలో భాగంగా సామూహిక సీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన వేడుకలు నిర్వహించారు. మహిళా కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మీ, ఐడీసీఎంఎస్ ఛైర్మన్ తారాచంద్, జిల్లా సంక్షేమాధికారి రసూల్‌బీ, జిల్లా ఆరోగ్య శాఖాధికారి రాజశ్రీ, సీడీపీఓ స్వర్ణలత, మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ సంతోష్, అంగన్వాడీ సూపర్ వైజర్లు మమత, బుజ్జి, రాధ, లక్ష్మీ, సరిత, సునీత, శోభ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'సహజ వనరులను' బాధ్యతగా ఉపయోగించాలి



అతిథులతో విద్యార్థులు, రిజిస్ట్రార్ యాదగిరి

తెయూ(డిచ్‌పల్లి): పునరాత్పాదక సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకున్నప్పుడే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని సెంట్రల్ ఇన్‌స్టాల్ మెడిసినల్ ప్లాంట్ శాస్త్రవేత్త డాక్టర్ కోటేష్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం తెయూ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా తెయూలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించాయి. ఈ సందర్భంగా 'సుస్థిర అభివృద్ధి- పునరుత్పాదక సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవడం' అనే అంశంపై పలువురు శాస్త్రవేత్తలు ప్రసంగించారు. డాక్టర్ కోటేష్‌కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో ముఖ్యంగా ఔషధ ఉత్పత్తుల రంగంలో ఎంట్రప్రెన్యూర్‌షిప్ అవకాశాలు వికసిస్తున్నాయన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ జలపతి మాట్లాడుతూ.. డ్రగ్ డిస్కవరీ ప్రాసెస్, కెమిస్ట్రీలో ఏఐ టెక్నాలజీ ప్రభావం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. తెయూ రిజిస్ట్రార్ యాదగిరి మాట్లాడుతూ.. విద్యారంగానికి, పరిశ్రమలకు మధ్య ఉన్న అంతరాన్ని విద్యార్థి లోకం తెలుసుకునేందుకు ఈ రకమైన కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. అనంతరం రిజిస్ట్రార్ యాదగిరి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్.ఆరతి క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, టీజీకాస్ట్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ వాసం చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి





నగరంలో స్వచ్ఛత ర్యాలీని ప్రారంభిస్తున్న మేయర్ నీతూకిరణ్.. ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

నిజామాబాద్ సిటీ: ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మేయర్ నీతూకిరణ్ అన్నారు. నగరంలో శనివారం స్వచ్ఛతా హీ సేవా అవగాహనా ర్యాలీని మేయర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సెప్టెంబర్ నుంచి గాంధీ జయంతి రోజు వరకు నగరంలో ఈ కార్యక్రమాలు నగరమంతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛదనం, పరిశుభ్రత కార్యక్రమాలు ప్రతి డివిజన్‌లో జరుపుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మంద మకరందు మాట్లాడుతూ.. నగర ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త, పరిసరాల శుభ్రత వంటి అంశాలపై మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. అడిషనల్ కమిషనర్ శంకర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాల్లో శనివారం తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పద్మశాలీలు, బీసీ సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు ఆయా మండ లాలు, గ్రామాల్లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహా లు, చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి, ఘ నంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువు రు నేతలు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గా ల సంక్షేమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ఎంతో కృషి చేశారన్నారు. చేనేత రంగం అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరవలేనిదని అన్నారు. తన మంత్రి పదవిని త్యాగం చేసి తెలంగాణ కోసం పోరాడారని కొనియాడారు. లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘ ప్రతినిధులు, చేనేత సహకార సంఘాల సభ్యులు, వివిధ సంఘాల నతదితరులు పాల్గొన్నారు.



నగరంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పద్మశాలి సంఘ నేతలు



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



బోర్గాం(పి)లో..



సిరికొండ మండలంలో..

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



సదస్సులో మాట్లాడుతున్న యాదగిరి

తెయూ(డిచ్‌పల్లి): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నాగరికత, అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని విధ్వంసం చేయడం సరికాదని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి పేర్కొన్నారు. సాహిత్య అకాడమి, తెలంగాణ యూనివర్సిటీ తెలుగు అధ్యయన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తెయూలో 'తెలుగు సాహిత్యం-పర్యావరణ దృక్కోణం' సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి రిజిస్ట్రార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలుగు శాఖ పర్యావరణం పట్ల సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆధునికత పేరుతో ప్రపంచ దేశాలన్నీ పర్యావరణ కాలుష్యాన్ని పెంచుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాహిత్య అకాడమి కన్వీనర్ ప్రొఫెసర్ మృణాళిని మాట్లాడుతూ.. ప్రాచీన సాహిత్యంలోనూ పర్యావరణ ప్రస్తావన ఉందన్నారు. సాహిత్య అకాడమి జనరల్ కౌన్సిల్ సభ్యులు ఎస్‌వి సత్యనారాయణ మాట్లాడుతూ.. వాతావరణం, జలావరణం, జీవావావరణాలు నాటి నుంచి నేటి వరకు తెలుగు సాహిత్యంలోకి వచ్చాయన్నారు. అలాగే తెయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్‌ఆరతి, ప్రొఫెసర్ లావణ్య, తెలుగు అధ్యయన శాఖ విభాగాధిపతి లక్ష్మణచక్రవర్తి మాట్లాడారు. తెలుగు సాహితీ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక



ఎంపికలు నిర్వహిస్తున్న ఎన్‌సీసీ అధికారులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని గిరిరాజ్ కళాశాలలో శనివారం ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపికలు నిర్వహించారు. 12వ తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్ ఆధ్వర్యంలో ఎంపిక పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు ఎత్తు, పరుగు, వంటి శారీరక దారుఢ్య పరీక్షలు, జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలతో కూడిన పరీక్షను నిర్వహించారు. సుమారు 300మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా 45మంది క్యాడెట్లను ఎంపిక చేసిన్నట్లు బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ విష్ణు పి నాయర్ తెలిపారు. అధికారులు రామస్వామి, ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై సమావేశం



సిరికొండ: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఓటరు జాబితాపై జీపీ కార్యదర్శులతో ఎంపీడీవో మనోహర్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో కుటుంబ సభ్యులందరి పేర్లు ఒకే వార్డులో ఉండేలా చూడాలని ఆదేశించారు. చనిపోయిన వారి పేర్లు తొలగించాలన్నారు. ఎంపీవో తారాచంద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్లకు న్యాయం చేయాలి

నిజామాబాద్‌అర్బన్: మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల, కళాశాలలో కొనసాగుతున్న గెస్ట్ టీచర్లు, లెక్చరర్లకు న్యాయం చేయాలని వారు ఒక ప్రకటనలో కోరారు. 2016 సంవత్సరం నుంచి తాము విధులు నిర్వహిస్తున్నామన్నారు. కానీ ఇటీవల తమను తొలగించి, మళ్లీ డెమోలు నిర్వహించి కొందరినే విధుల్లోకి తీసుకుంటున్నారన్నారు. తమను తొలగించకుండా కొనసాగించాలన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	75,300	వెండి (కిలో)	92,000
22 క్యారెట్స్	69,467		


– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	28	50	గాజరుగడ్డ	40	70
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	25	50
జీరకాయ	50	80	దోసకాయ	25	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	60	90	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	75
వంకాయ	30	60	బీట్‌రూట్	30	50
పాలకూర	70	110	కరివేపాకు	40	60
మెంతికూర	90	140	చామగడ్డ	40	60
కొత్తిమీర	80	120	గోరుచిక్కుడు	30	50
పుదీనా	80	120	చిక్కుడుకాయ	70	100
క్యాప్సికం	50	75			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	35: చిన్నకథ కాదు (తెలుగు)-4.30, మత్తు వదలరా(తెలుగు)- 7.20 10.25
స్క్రీన్-2	సరిపోదా శనివారం (తెలుగు) - 1.30 7.25
స్క్రీన్-3	ట్రాన్స్‌ఫార్మర్స్ (ఇంగ్లీష్ 3డీ) - 11.00, 4.40, 10.35, ప్రేమనగర్ (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫైలం పిలగా(తెలుగు)-1.15, మత్తు వదలరా-2-4.00,7.00, 10.00
స్క్రీన్-2	ట్రాన్స్‌ఫార్మర్స్ వన్(3డీ ఇంగ్లీష్) - 11.00, 4.35, యుద్ధ (హిందీ) - 1.30, 7.05 స్త్రీ - 2 (హిందీ) - 10.10
స్క్రీన్-3	35 : మత్తువదలరా-2 -1.15, సరిపోదా శనివారం - 4.15 10.30, తుంబద్ (హిందీ) - 7.50
స్క్రీన్ -4	టికెట్స్ (తెలుగు)-9.55, తుంబద్(హిందీ) - 12.35, యుద్ధ(హిందీ)-3.15, ప్రేమాభిషేకం-6.20, ప్రేమనగర్(తెలుగు)-10.10
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	మత్తువదలరా-2 (తెలుగు)
నటరాజ్	యుద్ధ (హిందీ)
విజయ్	ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)

సంక్షిప్తం

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌కు ఘన స్వాగతం



నిజామాబాద్ రూరల్: నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డికి శనివారం పార్టీ శ్రేణులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాధవనగర్ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు పంచుకున్నారు. నాయకులు సాయారెడ్డి, రాధకిషన్, సతీష్, సాయిలు, సుదీర్, దేవిదాస్ పాల్గొన్నారు

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కులాస్‌పూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం స్వర్ణలక్ష్మణరావు సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో టై, బెల్టులు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షురాలు స్వర్ణ సమత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాదుస్తుల వితరణ



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాతలు అందించిన క్రీడా పరేడ్ దుస్తులను శనివారం ఎంపీడీవో సతీష్ కుమార్ పంపిణీ చేశారు. దాతలు ఈగ చందూ, సోం రఘువీర్‌రెడ్డి, లోక పురుషోత్తంరెడ్డి, మగ్గిడి సుదర్శన్‌రెడ్డి దుస్తులకు ఆర్థికసాయం అందించారన్నారు. జీపీ కార్యదర్శి భరత్‌కుమార్, హెచ్‌ఎం సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తూంపల్లిలో 29న వైద్య శిబిరం



సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామంలో ఈనెల 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు శ్రీకాంత్ తెలిపారు. ఈమేరకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్పల్లి సీఐ భిక్షపతిని వారు శనివారం ఆహ్వానించారు. ఎస్సైలు రామ్, రామకృష్ణ, ఫౌండేషన్ సభ్యులు రాజేందర్, రవి, రాజు, బాలరాజు పాల్గొన్నారు.

ఆట స్థలం ప్రారంభం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని నిశిత ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం ఆట స్థలాన్ని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు ప్రారంభించారు. డీఈవో దుర్గాప్రసాద్, స్కూల్ ఛైర్మన్ నిఖిల్, వినయ్‌కుమార్, పూజ, రాజు, రామిందర్‌కౌర్, స్వప్న పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా వెంకటేశ్వర్‌రావు

మాక్లూర్: నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మాక్లూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాయినేని వెంకటేశ్వర్‌రావు నియమితులయ్యారు. ఈమేరకు శనివారం అధికారిక ఉత్తర్వులు అందినట్టు వెంకటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ అగ్రనాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

భజనతో భగవంతుడిని చేరొచ్చు



సుభాష్‌నగర్: భజనతో భగవంతుడి మదిని చేరొచ్చని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ కార్యవాహ రాజుల్‌వార్ దిగంబర్ అన్నారు. భారతమాత భజన్ పరివార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంఠేశ్వర్ ప్రఖండ భజన మండలి సమ్మేళనానికి ఆయన ముఖ్య వక్తగా విచ్చేసి మాట్లాడారు. భగవంతుడు మానవ రూపంలో జన్మించి నడయాడిన దేశం భారతదేశం అని, అంతటి మహోన్నతమైన ఈ దేశంలో భారతీయ సంస్కృతికి ఆధారంగా దేవాలయాలు వెలసిల్లుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి దేవాలయంలో భజన మండలి, భజన మండలి ఆధారంగా కుటుంబాల్లో సంస్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న భారతమాత భజన్ పరివార్ సభ్యుల కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు సోమ హనుమంతరావు, భారత్ మాతా భజన మండలి వ్యవస్థాపకుడు వైట్ల సుబ్బారావు, సహ సంయోజిక మేఘ సుబేదార్, పోతు గణేశ్, పొల్కం గంగా కిషన్, సుదర్శన్, ఈమని సాయి ప్రసాద్, గంగా ప్రసాద్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.